## MODULE -3 ఆంధ్రప్రదేశ్ లో వ్యవసాయ – వ్యాపారరంగం

**Module - 3**

**Dynamics of agriculture-crop (horticulture, field crops), sector-livestock (poultry dairy and fisheries) sector and inter linkages among the sectors. Agribusiness sector in Andhra Pradesh salient futures, constraints, sub sectors of agribusiness - input sector, production sector, processing sector.**

ESSAY QUESTIONS & ANSWERS.

### ప్ర. 1. వ్యవసాయాభివృద్ధికి పశుగణాభివృద్ధి, పాడి పరిశ్రమకు అంతర్గత సంబంధాలను వివరింపుము?

వ్యవసాయరంగ దిగుబడులు, రైతుల ఆదాయాలు, ఋతుపవనాల పరిమాణం, సకాల విస్తరణాంశాలపై ఆధారపడి ఉంటాయి. తగినంతగా నీటిపారుదల సౌకర్యాలు లేని ప్రాంతాలలో వ్యవసాయం వర్షాధారమవుతుంది. ఈ ప్రాంతాలలో రైతుల ఆదాయాలు, స్థిరంగా ఉండక అనేక హెచ్చుతగ్గులకు లోనవుతుంటాయి. కాబట్టి రైతులు అదనపు ఆదాయాన్ని సమకూర్చుకోవడానికి అనేక రకాల అనుబంధ వృత్తులపై ఆధారపడతారు. ముఖ్యంగా చిన్నకారు, సన్నకారు రైతులు వ్యవసాయ అనుబంధ పశుసంవర్ధక వృత్తులైన పాడి పరిశ్రమ, గొర్రెల పెంపకం, పట్టు పురుగుల పెంపకంలాంటి వృత్తులను శ్రద్ధ చూపుతారు. నీటిపారుదల సౌకర్యాలున్న ప్రాంతాలలోని రైతులు చేపలు, రొయ్యలు, పెంపకం లాంటి వృత్తులను చేపడతారు. కోళ్ళ పెంపకం కూడా ఈ కోవకు చెందినదేమైనా రైతుల కంటే ఇతరులు. ఈ వృత్తి పై ఎక్కువగా ఆధారపడుతున్నారని చెప్పవచ్చు. అదనపు ఆదాయ సంపాదనకు ఉద్దేశించిన అనుబంధ వృత్తులు కాలక్రమంలో కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అమలు చేస్తున్న అనేక పథకాల ప్రోత్సాహకాలలో వ్యవసాయదారులకే కాకుండా వ్యవసాయేతర పనివాళ్ళకు కూడా జీవనాధార వృత్తులుగా మారాయని చెప్పవచ్చు.

### పశుగణాభివృద్ధి :

పశుసంపద పెంపుదలకు అవసరమైన పశువైద్య సౌకర్యాల కల్పనకు ప్రయత్నాలు ముమ్మరంగా చేపట్టారు. మొదటి పంచవర్ష ప్రణాళికా కాలంలోనే జిల్లా స్థాయిలో పశువైద్య శాలలు నెలకొల్పారు. అసలు 1948 లోనే అధిక పాలదిగుబడినిచ్చేమేలురకం ఆవులు, ఎద్దుల పెంపుదలకు విశాఖపట్నంలో ఒక పశుక్షేత్రాన్ని కూడా ఏర్పాటు చేశారు. దక్షిణ భారతదేశంలోనే మొట్ట మొదటి

సారిగా ప్రమాణీకరించిన, వెన్న శాతం తగ్గించిన పాల తయారీ విశాఖపట్నం పశుక్షేత్రంలో మొదలైంది. ఇక్కడ ముర్రజాతి గేదెల పెంపకాన్ని చేపట్టి పాల కేంద్రాలను ఏర్పాటు చేశారు.

గతంలో ప్రవేశ పెట్టిన కీలక గ్రామీణ పథకాల ద్వారా అనేక మేలుజాతి పశువుల సంపకానికి, నాణ్యమైన గర్భధారణ ప్రయోగశాలలు ప్రారంభించారు. పశువుల పెంపక సంఘాలను నెలకొల్పి పశుగణాభివృద్ధికి అవసరమైన పాడి గేదెల సంరక్షణ, పాల ఉత్పత్తి పెంపు, ఇతర పశు సంబంధ వ్యాధుల నివారణలపై అనేక ప్రదర్శనలు ఏర్పాటు చేసి ప్రజల్లో పశుగణాభివృద్ధి పట్ల ఆసక్తిని పెంచారు. తెలంగాణా ప్రాంతంలోని కరీంనగర్ పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో దాదాపు 70 పశు వైద్యశాలలను నెలకొల్పి, పశువైద్య అధికారులను నియమించి, కీలక గ్రామీణ కేంద్రాల పనితీరును మెరుగుపరచారు. ఋణాలను నిర్మించి మేలురకం పశువుల ఉత్పత్తిని ప్రోత్సహించారు. .

జాతీయ పశుగణాభివృద్ధి విధానాలకు అనుగుణంగా రాష్ట్రంలో కూడా అనేక పశుగణాభివృద్ధి పథకాల ద్వారా పోషకాహారలోటును తీర్చడానికి పశుగణ ఉత్పతులను పెంచడానికి సాంకేతిక సహాయం కూడా కల్పించగలిగింది. 2010-11 సంవత్సర గణాంకాల ప్రకారం స్థూల రాష్ట్రీయ ఉత్పత్తిలో 5.6 శాతం, రాష్ట్ర వ్యవసాయరంగ ఉత్పత్తిలో 260 శాతం దాని ఉపరంగమైన పశుగణాభివృద్ధినుంచి లభిస్తోంది. రాష్ట్రంలోని బర్రెలు, గొర్రెల జనాభా స్థిరంగా పెరుగుతూ ఉండగా 1999 నుంచి కోళ్ళ జనాభా గణనీయంగా పెరిగింది. 2007 గణాంకాల ప్రకారం రాష్ట్రంలోని పశుగణ జనాభా వివరాలు పట్టికలో చూపబడ్డాయి.

| | పశువుల రకాలు | లక్షలలో |
|---|---|---|
| 1 | పశువులు, బర్రెలు | 112.23+132.72 |
| 2 | గొర్రెలు, మేకలు | 255.39+96.26 |
| 3 | కోళ్ళు | 1239.85 |

| | పశువుల రకాలు | 2007 (లక్షలలో) | 2012 (లక్షలలో) |
|---|---|---|---|
| 1 | పశువులు | 52.73 | 47.18 |
| 2 | గేదెలు | 82.30 | 64.62 |
| 3 | గొర్రెలు | 121.20 | 135.60 |
| 4 | మేకలు | 48.24 | 44.96 |

## పాడి పరిశ్రమ:

పాడి పరిశ్రమాభివృద్ధికి రాష్ట్రంలో రూ. 82.65 లక్షల వ్యయంలో కొత్తగా 8 పథకాలను అమలు చేశారు. ఈ పథకాల క్రింద ఆంధ్రప్రాంతాలలో రూ. 57.70 లక్షలు, 44 వ్యాపార పర్యావరణము తెలంగాణా ప్రాంతంలో రూ. 24.95 లక్షలు వ్యయం చేశారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం కూడా రూ. 78.18 లక్షలు సమకూర్చింది. ఈ పథకాల ద్వారా పట్టణ ప్రాంతాల ప్రజలకు పాల సరఫరా ఎక్కువ చేశారు. పాడి పరిశ్రమ సమాఖ్య సభ్యులు పాడి గేదెలను కొనడానికి ఋణాలు కూడా మంజూరు చేశారు. పాల సరఫరా పథకం క్రింద 5 మునిసిపాలిటి పట్టణాలలో పాల సరఫరా కేంద్రాలను, చాలా జిల్లా కేంద్రాలలో మధ్యరకం పాడి పరిశ్రమ కేంద్రాలను స్థాపించారు. వాటికి అవసరమైన భవనాలు, యంత్ర పరికరాలు, శీతలీకరణ పరికరాలు, నిల్వ సౌకర్యాలు పరిశుభ్రమైన పాల సరఫరా చేయడానికి ఏర్పాట్లు చేశారు.

పట్టణ ప్రాంతాలకు పాల సరఫరా విస్తరించడానికి విశిష్ట పాల సరఫరా పథకాన్ని ఉధృతంగా అమలు చేశారు. UNICEF సహకారంతో విజయవాడ, హైదరాబాదు, సికింద్రాబాదు నగరాలకు పాల సరఫరాను పెంచే ఏర్పాటు చేశారు. మూడో పంచవర్ష ప్రణాళిక కాలంలో విశిష్ఠ పాల సరఫరా పథకాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు విస్తరించారు. ఈ కార్యక్రమం క్రింద 19 పథకాలను రూ. 296.00 లక్షల వ్యయంతో రాష్ట్రమంతా అమలుచేశారు. రూ. 196,00లక్షల వ్యయంతో 13 పథకాలను ఆంధ్రప్రాంతంలోను రూ. 100.00 లక్షల వ్యయంతో 6 పథకాలను తెలంగాణా ప్రాంతంలోనూ అమలుచేశారు.

మొదటి మూడు పంచవర్ష ప్రణాళికల తరువాత మూడు వార్షిక కాలంలో అమలుచేసిన పశుగణాభివృద్ధి పథకాలవల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వ్యవసాయరంగంలో తరువాత పశుగణాభివృద్ధి ఎక్కువ ప్రాధాన్యతను సంతరించుకొంది.

1966 పశుగణాంకాల ప్రకారం రాష్ట్రంలో 315.94 లక్షల పశువులున్నట్లు చెప్పబడింది. దేశంలోని అన్ని రాష్ట్రాలలో పశుగణాంకాల ప్రకారం ఆంధ్రరాష్ట్రం నాలుగవ స్థానంలో నిలిచింది. ఆంధ్రప్రదేశ్ లోని మొత్తం పశుసంఖ్యలో 61.0 పశుగణాంకాల ప్రకారం ఆంధ్రరాష్ట్రంనా శాతం ఆవులు, గేదెలు కాగా 37.0 శాతం గొర్రెలు, మేకలు ఉండేవి. రాష్ట్రంలోని మూడు ప్రాంతాలలో పశుగణాంకాల ప్రకారం ఎక్కువ శాతం పశువులు, (129.3 లక్షలు) తెలంగాణాలోనూ, తక్కువశాతం (74.7 లక్షలు) రాయలసీమ ప్రాంతాలలోనూ, 11.24 లక్షల పశువులు ఆంధ్రప్రాంతంలోనూ ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఉపయోగపడని పశువుల సంఖ్య (2.4 లక్షలు) కూడా ఎక్కువగా తెలంగాణా ప్రాంతంలోనే ఉండేవి.

ఆంధ్రప్రాంతంలోని 6 పశుగణాభివృద్ధి కేంద్రాలకు అదనంగా మరొక కేంద్రాన్ని నెలకొల్పి రూ. 10.40 లక్షలు వ్యయం చేశారు. పాడి పరిశ్రమాభివృద్ధి ప్రాజెక్టును విస్తృతపరచి విజయవాడ పట్టణానికి పాల సరఫరా పెంచారు.

చిన్న, సన్నకారు రైతు సంప్రదాయ వృత్తియైన పాడి పరిశ్రమ అభివృద్ధికి తమ కృషిని వినియోగించే అవకాశం ఏర్పడింది. పట్టణాలకు దగ్గర్లో చిన్న చిన్న కాలనీలలో పాడి పశువులను పెంచుతూ పాల ఉత్పత్తిని అధికం చేసి, పాలశీతల కేంద్రాలు నెలకొలి పట్టణ ప్రజలకు పాలసరఫరా ఎక్కువగా చేసి ఆదాయాన్ని సంపాదించేవారు. విజయవాడలో రూ.4.35 లక్షల వ్యయంతో సంఘటిత పాలప్రాజెక్టును నిర్మించి, పాల ఉత్పత్తికి అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు (గేదెల అభివృద్ధి మేత, సరఫరా, ఋణ సౌకర్యాలు, మార్కెటింగ్ సౌకర్యాలు, సంఘటితం చేశారు. విజయవాడలో 4 పాల శీతల కేంద్రాలు ఏర్పాటు చేసి సేకరించిన పాలను జంటనగరాలకు రవాణా చేసేవారు. అంతేకాకుండా విశాఖపట్నం, నెల్లూరు, వరంగల్ పట్టణాలకు పాలు సప్లయ్ చేయడానికి పాల కేంద్రాలను ప్రారంభించారు.

అయిదవ పంచవర్ష ప్రణాళిక కాలంలో (1949-79) పశుగణాభివృద్ధి పాడి పరిశ్రమలకు ప్రాధాన్యత పెరిగింది. ప్రజలు పప్పుధాన్యాల వినియోగాన్ని తగ్గించి, బలవర్ధమైన గుడ్లు, పాలు, మాంస వినియోగాన్ని ఎక్కువ చేశారు.

పశుగణాభివృద్ధి కార్యక్రమాలపై ఆరవ పంచవర్ష ప్రణాళిక కాలంలో రూ. 909.93 లక్షలు కేటాయించగా రూ 855.0 లక్షల ఖర్చు చేశారు. రాష్ట్రంలో 102 పశుసంవర్ధక సంస్థలు, వైద్యశాలలు స్థాపించి పశువుల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేశారు. ఏడవ పంచవర్ష ప్రణాళిక కాలంలో అనేక పశువైద్యశాలలను గ్రామాలలో నెలకొల్పటమే కాకుండా, ప్రస్తుతం ఉన్న వైద్యశాలల పనితీరును మెరుగుపరచారు. అధిక పాల దిగుబడిని ఇచ్చే పశువులను IRDP పథకం క్రింద చిన్న సన్నకారు రైతులు, బలహీన వర్గాల వారికి పంపిణీ చేసి పాడి పరిశ్రమను అభివృద్ధి పరచారు. . చాలాచోట్ల పశు వీర్య సేకరణ కేంద్రాలను నెలకొల్పి, పశుసంపద వృద్ధికి ప్రయత్నించారు.

గుజరాత్ లోని ఆనంద్ పాడి పరిశ్రమాభివృద్ధి ప్రాజెక్టులాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ఈ పథకాన్ని మూడు స్థాయిల్లో అమలుచేశారు. గ్రామస్థాయిలో పాల ఉత్పత్తిదారుల సహకార సంస్థలు, జిల్లాస్థాయి పాల ఉత్పత్తిదారులు, సహకార సంఘాలు, రాష్ట్రస్థాయిలో A.P Dairy Development Cooperature ledaration oogoo s sveu నిర్వహించారు.

పాడి పరిశ్రమ అభివృద్ధి ద్వారా రైతులకు అదనపు ఆదాయం సమకూర్చడానికి ప్రభుత్వం ప్రధానమంత్రి ప్యాకేజీ పథకం ద్వారా క్షామ పీడిత రైతుల ఆత్మహత్యలు, జరిగిన 16 జిల్లాలకు 48.808, అధిక పాలదిగుబడిని ఇచ్చే పాడి గేదెలను ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసింది. ఈ పథకం 50 శాతం సబ్సిడీతో అమలుచేసి రూ.73.21 కోట్లు ఖర్చు చేసారు.

2014 జూన్లో తెలంగాణా విడిపోయిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య భారత ప్రభుత్వ సహాయంతో రాష్ట్రంలో పశుగణాభివృద్ధి కోసం ఒక కార్యాచరణ ప్రణాళికను అమలుచేసింది. ఆరు జిల్లాల్లో ప్రస్తుతమున్న దినసరి, 20 లక్షల లీటర్ల పాల ఉత్పత్తిని 5.0 లక్షల లీటర్లకు పెంచడానికి రూ. 2000 కోట్లు వ్యయం చేసింది. కృష్ణా, నెల్లూరు, కర్నూలు జిల్లాల్లోని 1000 గ్రామాలలో 2015-16 నుంచి దినసరి 1.0 లక్షల లీటర్ల పాల సేకరించే ఏర్పాటు చేసింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గణాంకాల ప్రకారం (13 జిల్లాల) రాష్ట్రంలో పాల ఉత్పత్తి 2013-14లోని 90.83 లక్షల మి.టన్నుల నుంచి 2014-15లో 9 చిడి 6.31 శాతానికి పెరిగింది.

ప్ర. 2. ఆంధ్రప్రదేశ్ లో వ్యవసాయము ఒక వ్యాపారముగ దానికున్న *లక్షణములను వివరంపుము (Characteristics as a Business enterprise).*(లేదా) వ్యవసాయమునకున్న సంస్థాగత (Farm enterprise) లక్షణములను తెల్పుము.

'వ్యవసాయమునకు కొన్ని ప్రత్యేక లక్షణములున్నవి.

1. ఉత్పత్తిలో ప్రకృతి శక్తుల ప్రభావము: వ్యవసాయము ప్రధానముగ జీవశాస్త్ర లక్షణముగలది. పర్యావరణములలో కొద్ది మార్పు వచ్చిననూ అనేక ఇబ్బందులకు గురి అవుతుంది. వ్యవసాయము ఋతుసంబంధమయినది, జీవశాస్త్రములో ముడిపడినది అయినందున వ్యవసాయదారులకు దానిపై నియంత్రణకు అవకాశములేదు.

2. పరిశ్రమల కన్నా వ్యవసాయములో భూమి. ఎక్కువ కావలె. అందుచేత వ్యవసాయ రంగములో క్షీణ ప్రతిఫలాలు త్వరగవస్తాయి. భూస్వామ్య పద్ధతులు ముఖ్యపాత్ర వహిస్తాయి.

3. ఉత్పత్తి యూనిట్ పరిమాణము తక్కువగా నుండుట: సాధారణముగా వ్యవసాయములో ఉత్పత్తి యూనిట్ పరిమాణము (Size of production unit) శ్రమ విభజనకు అవకాశము తక్కువ. వ్యవసాయము. మౌలికముగ, భారీ ఉత్పత్తి కార్యకలాపములకు అనుకూలముగనుండదు.

4. శీతోష్ణ పరిస్థితులపై ఎక్కువ ఆధారపడుట: శీతోష్ణ పరిస్థితులు, వర్షపాతము మొదలగు వాటిలోవచ్చు ఆకస్మికమార్పులు వ్యవసాయములో పెద్ద ఒడిదుడుకులను తెస్తాయి. నష్టభయము, అనిశ్చితలు ఎక్కువ. నిర్వహణ, విధానములలో చాల సరళత అవసరమవుతుంది.

5. నిర్ణయముల వేగము-తరచు నిర్ణయములు: వ్యవసాయములో కొన్ని సందర్భములలో నిర్ణయములు అతి త్వరగ తీసుకొనవలె. ఉదాహరణకు వరదలవలన వ్యవసాయ క్షేత్రములో నీరు నిలచినపుడు, వ్యయములను పరిగణించకుండా అప్పటి కప్పుడు రాత్రింబవలు శ్రమచేసి నీటిని తోడివేయవలె. ఆకస్మిక కారణములవలన వచ్చు సర్దుబాట్లుకు నిర్ణయములు తరచు తీసుకొనుచుండవలె.

6.వస్తు ప్రమాణీకరణ అవకాశము తక్కువ: పరిశ్రమల వలె వ్యవసాయములో -స్తు ప్రమాణీకరణకు అవకాశం తక్కువ. పరిమాణము, నాణ్యత రూపములో ఒక విధముగనున్న వస్తువును భారీ ఉత్పత్తి చేయుటకు పరిశ్రమలలో సాధ్యమవుతుంది. కాని వ్యవసాయరంగములో ఈ అవకాశము తక్కువ. కాబట్టి వివిధ తేడాలున్న ఒకే వస్తువును విక్రయించుటలో మార్కెటింగ్ సమస్యలను ఎదుర్కొనవలసి వస్తుంది.

7. మూలధన టర్నోవర్ (Turnover) రేటు వ్యవసాయములో తక్కువ : వ్యవసాయ క్షేత్రము మొత్తము మూలధన పెట్టుబడికి వచ్చిన ప్రతిఫలము శాతము మూలధన టర్నోవర్ అంటారు.

$$\text{మూలధన టర్నోవర్ రేటు} = \frac{\text{స్థూల ఆదాయము}}{\text{మొత్తం వ్యవసాయ క్షేత్ర ఆస్తులు}} \times 100$$

$$\frac{\text{Gross Income}}{\text{Total farm Assets}} \times 100$$

వ్యవసాయములో టర్నోవర్ రేటు సాపేక్షముగ తక్కువ. ఎందుచేతననగా ఉత్పత్తి ప్రక్రియ ఎక్కువ కాలవ్యవధి కల్గి ఉంటుంది. కాబట్టి మూలధన ఉపయోగములో వ్యవసాయరంగ సమస్యలు పరిశ్రమలకన్నా భిన్నముగ నుంటాయి. అంతేగాక పరపతి సమస్యలు కూడా భిన్నముగ ఉంటాయి.

8. విత్త వనరులు (Financing): వ్యవసాయము ఎక్కువ నష్టభయములకు, అనిశ్చితలకు గురి అగుటవలన మరియు మూలధన టర్నోవర్ రేటు తక్కువగ నుండుటవలన, వ్యవసాయములో పెట్టుబడులు, పరపతి లభ్యత, ఋణముల చెల్లింపుకాలము, వడ్డీరేటు మొదలగునవి పరిశ్రమలకన్నా భిన్నముగ నుండవలె. వ్యవసాయ పరిస్థితులకు అనుగుణముగ నుండవలె.

9. వ్యాపారము మరియు కుటుంబము (Home and Business) : వ్యవసాయమునకు ఒక ప్రత్యేక లక్షణమున్నది. వ్యాపారము, జీవన విధానము (Way of life) సమ్మిళితమయి ఉంటాయి. అందుచేత సమాజ మరియు వ్యక్తిగత మానసిక దృక్పథములు వ్యవసాయమును ఎక్కువగ ప్రభావితం చేస్తాయి..

**10. స్థిర, చర వ్యయములు :** వ్యవసాయములో స్థిర వ్యయములు (fixed costs) ఎక్కువ. అందుచేత ఉత్పత్తిలో శీఘ్ర సర్దుబాట్లు చేయుట కష్టము.

**11. అవ్యాకోచ డిమాండ్ (Inelastic Demand):** వ్యవసాయ రంగము నుండి ప్రధాన ఉత్పత్తులు ఆహార పదార్థములు, ముడిపదార్థములు. వీటికి సాధారణముగ డిమాండ్ అవ్యాకోచమయినది. అందుచేత ఉత్పత్తి పెరుగుదల ధరలను ఎక్కువగ తగ్గిస్తుంది. ఉత్పత్తి పెరుగుదలవలన ఆదాయములు పెరగకపోవచ్చు లేదా తగ్గవచ్చు.

**12. వ్యవసాయ ఉత్పత్తుల వినియోగములో కాల కాఠిన్యతలు ఎక్కువ (Time rigidities):** వ్యవసాయ వస్తువులు సాధారణముగ త్వరగ చెడిపోవునవిగ వుంటాయి (perishable). వాటి వినియోగము ఎక్కువకాలము వాయిదా వేయుటకు వీలుండదు. కొన్ని వస్తువులకు రవాణా మరియు నిల్వవసతులుకావలె. అందుచేతనే మధ్యవర్తులు వ్యవసాయములో ఎక్కువ పాత్ర వహిస్తుంటారు.

**13. మారుతున్న ఆర్థికపరిసరములు - వ్యవసాయము:** నిరంతరము మారుచున్న ఆర్థిక పరిసరములు వ్యవసాయమునకు ఒక ప్రత్యేక లక్షణము. ధరలు, ఉత్పత్తి పద్ధతులు, ప్రభుత్వ విధానములు, మార్కెటు పరిస్థితులు తరచు మారుతుంటాయి. ఈ మార్పుల కనుగుణముగ వ్యవసాయములో సర్దుబాట్లు చేయవలసి ఉంటుంది. వ్యవసాయ వ్యవస్థీకరణ, ఉత్పత్తి నిర్ణయములలో సర్దుబాట్లు తరచుగ చేయవలసి ఉంటుంది..

**14. వ్యవసాయ పరిస్థితుల మార్పులను గురించి సంపూర్ణ పరిజ్ఞానము లేకుండుట (Farmers lack of knowledge):** ధరలు, డిమాండ్, పర్యావరణ పరిస్థితులు, శీతోష్ణస్థితి, వర్షపాతములో మార్పులు, ప్రభుత్వ విధానములో మార్పులు, సాంకేతిక పరిజ్ఞాన మార్పులు గురించి వ్యవసాయదారునికి స్పష్టమయిన పరిపూర్ణ సమాచారము లభించుట చాలకష్టము. అందుచేత వ్యవసాయ వ్యాపారము ఎక్కువ నష్టభయము, అనిశ్చితలలో నిర్వహించవలసి ఉంటుంది.

నిరంతరము ఏర్పడుచున్న మార్పులు, పరిపూర్ణ పరిజ్ఞానము లోపించుట కారణములవలన, వ్యవసాయదారులు తమ అనుభవము ప్రాతిపదికగ సర్దుబాట్లు చేసుకొనవలసి ఉంటుంది.

పైన వివరించిన విధముగ, వ్యవసాయ వ్యాపారమునకు కొన్ని ప్రత్యేక లక్షణములున్నవి.

**ప్ర. 3. వ్యవసాయాభివృద్ధికి పశుగణాభివృద్ధి, పాడి పరిశ్రమలు అంతర్గత సంబంధాలు వివరింపుము?**

**(లేదా) ఆంధ్రప్రదేశ్ లో పాడి పరిశ్రమలపై ఒక వ్యాసము వ్రాయుము?**

వ్యవసాయరంగ దిగుబడులు, రైతుల ఆదాయాలు, ఋతుపవనాలు పరిమాణం, సకాల విస్తరణాంశాలపై ఆధారపడి ఉంటాయి. తగినంతగా నీటిపారుదల సౌకర్యాలు లేని ప్రాంతాలలో వ్యవసాయరంగం వర్షంపై ఆధారపడి ఉన్నాయి. ఈ ప్రాంతాలలో రైతుల ఆదాయాలు స్థిరంగా ఉండక అనేక హెచ్చుతగ్గులకు లోను అవుతుంది. కాబటి అదనపు ఆదాయాన్ని సమకూర్చుకోవడానికి అనేక రకాల అనుబంధ మ ఆధారపడతారు. ముఖ్యంగా చిన్నకారు, సన్నకారు రైతులు వ్యవసాయ అనం పశుసంవర్ధక వృత్తులైన పాడి పరిశ్రమ, గొర్రెలు పెంపకం, పట్టుపురుగుల పెంపకంలా వృతులను శ్రద్ధ చూపుతారు. నీటిపారుదల సౌకర్యాలున్న ప్రాంతాలలోని రైతులు చేసే రొయ్యలు పెంపకం లాంటి వృత్తులను చేపడతారు. కోళ్ళ పెంపకం కూడా ఈ కోవకు చెందినదేమైనా రైతుల కంటే ఇతరులు ఈ వృత్తిపై ఎక్కువగా ఆధారపడి ఉన్నారు చెప్పవచ్చు. అదనపు ఆదాయ సంపాదనకు ఉద్దేశించిన అనుబంధ వృతులు కాలక్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అమలు చేస్తున్న అనేక పథకాలు ప్రోత్సాహకాలతో వ్యవసాయదారులకే కాకుండా వ్యవసాయేతర పనివాళ్ళకు కూడా జీవనాధార వృత్తులుగా మారాయని చెప్పవచ్చు.

**పశుగణాభివృద్ధి :** పశుసంపద పెంపుదలకు అవసరమైన పశువైద్య సౌకర్యాల ఆ కల్పనకు ప్రయత్నాలు ముమ్మరంగా చేపట్టారు. మొదటి పంచవర్ష ప్రణాళిక కాలంలోనే జిల్లా స్థాయిలో పశువైద్యశాలను నెలకొల్పారు. అసలు 1948 లోనే అధిక పాల దిగుబడినిచ్చే మేలురకం ఆవులు, పెంపుదలకు విశాఖపట్నంలోని ఒక పశుక్షేత్రాన్ని కూడా ఏర్పాటు చేశారు. దక్షిణ భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా ప్రామాణీకరించిన వెన్న శాతం తగ్గించిన పాలు తయారీ విశాఖపట్నం పశుక్షేత్రంలో మొదలైంది. ఇక్కడ ముర్రాజాతి గేదెల పెంపకాన్ని చేపట్టి పాల కేంద్రాలను ఏర్పాటు చేశారు.

గతంలో ప్రవేశపెట్టిన చీలికగ్రామీణ పథకాల ద్వారా అనేక మేలుజాతి పశువుల పెంపకానికి, నాణ్యమైన గర్భధారణ ప్రయోగశాలలు ప్రారంభించారు. పశువులు పెంపక సంఘాలను నెలకొల్పి పశుగణాభివృద్ధికి అవసరమైన పాడి గేదెల సంరక్షణ, పాల ఉత్పత్తి పెంపు ఇతర పశుసంబంధ

వ్యాధుల నివారణలపై అనేక ప్రదర్శనలు ఏర్పాటు చేసి ప్రజల్లో పశుగణాభివృద్ధి పట్ల ఆసక్తిని పెంచారు. తెలంగాణా ప్రాంతంలోని కరీంనగర్ పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో దాదాపు 70 పశువైద్యశాలలను నెలకొల్పి, పశువైద్య అధికారులను నియమించి, కీలక గ్రామీణ కేంద్రాల పనితీరు మెరుగుపరిచారు. కోశాలను నిర్మించి మేలురకం పశువు ఉత్పత్తిని ప్రోత్సహించారు. జాతీయ పశుగణాభివృద్ధి విధానాలకు అనుగుణంగా కూడా అనేక పశుగణాభివృద్ధి పథకాల ద్వారా పోషకాహార లోటును తీర్చడానికి పశువు గణ ఉత్పత్తి 2010-11 సం|| గణాంకాల ప్రకారం స్థూల రాష్ట్రీయ ఉత్పత్తిలో 5.6%, రాష్ట్ర వ్యవసాయరంగ ఉత్పత్తి 26.0% దాని ఉపరంగమైన పశుగణాభివృద్ధి నుంచి లభిస్తుంది. రాష్ట్రంలోని గేదెలు, గొర్రెలు జనాభా స్థిరంగా పెరుగుతూ ఉండగా 1999 నుంచి కోళ్ళ జనాభా గణనీయంగా పెరిగింది. 2007 గుణాంకాల ప్రకారం రాష్ట్రంలోని పశుగణ జనాభా వివరాలు పట్టికలో చూపబడ్డాయి.

| | పశువుల రకాలు | లక్షలలో |
|---|---|---|
| 1 | పశువులు, గేదెలు | 112.23+132.72 |
| 2 | గొర్రెలు, మేకలు | 255.39+96.26 |
| 3 | కోళ్ళు | 1239.85 |

| | పశువుల రకాలు | 2007 (లక్షలలో) | 2012 (లక్షలలో) |
|---|---|---|---|
| 1 | పశువులు | 52.73 | 47.18 |
| 2 | గేదెలు | 82.30 | 64.62 |
| 3 | గొర్రెలు | 121.20 | 135.60 |
| 4 | మేకలు | 48.24 | 44.96 |

## పాడి పరిశ్రమ:

పాడి పరిశ్రమాభివృద్ధికి రాష్ట్రంలో 82.65 లక్షల వ్యయంతో కొత్తగా 8 పథకాలు అమలు చేశారు. ఈ పథకాలు క్రింద ఆంధ్ర రూ. 57.70 లక్షలు, తెలంగాణా ప్రాంతాలు రూ. 24.95 లక్షలు వ్యయం

చేశారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం కూడా రూ. 17. 18 లక్షలు సమకూర్చింది. ఈ పథకాల ద్వారా పట్టణ ప్రాంతాల ప్రజలకు పాల సరఫరా ఎక్కువ చేశారు. పాడి పరిశ్రమల సమాఖ్య సభ్యులు పాడి గేదెలను కొనడానికి ఋణాలు కూడా మంజూరు చేశారు. . పాల సరఫరా పథకం క్రింద 5 మునిసిపాలిటీ పట్టణాలలో పాల సరఫరా కేంద్రాలను చాలా జిల్లా కేంద్రాలలో మధ్యరకం పాడి పరిశ్రమ కేంద్రాలను స్థాపించారు. వాటికి అవసరమైన భవనాలు యంత్ర పరికరాలు, శీతలీకరణ పరికరాలు, నిల్వ సౌకర్యాలు, పరిశుభ్రమైన పాల సరఫరా చేయడానికి ఏర్పాట్లు చేశారు.

పట్టణ ప్రాంతాలకు పాల సరఫరా విస్తరించడానికి విశిష్ట పాల సరఫరా పథకాన్ని ఉధృతంగా అమలు చేశారు. UNICEF సహకారంతో విజయవాడ, హైదరాబాద్, సికింద్రాబాదు నగరాలకు పాల సరఫరాను పంచే ఏర్పాటు చేశారు. 3వ పంచవర్ష ప్రణాళిక కాలంలో విశిష్ట పాల సరఫరా పథకాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు విస్తరించారు. ఈ కార్యక్రమం క్రింద 19 పథకాలను రూ. 296.00 లక్షల వ్యయంతో రాష్ట్రమంతా అమలు చేశారు. రూ. 196.00 లక్ష వ్యయంతో 13 పథకాలు ఆంధ్రప్రాంతంలోనూ, రూ. 100.00 లక్షల వ్యయంతో 6 పథకాల తెలంగాణా ప్రాంతాలను అమలు చేశారు. మొదటి 3 పంచవర్ష ప్రణాళిక తరువాత మూడవ వార్షిక కాలంలో అమలుచేసిన పశుగణాభివృద్ధి పథకాలు వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వ్యవసాయరంగంలో అరువాత పశుగణాభివృద్ధి ఎక్కువ ప్రాధాన్యతను సంతరించుకొంది.

చిన్న, సన్నకారు రైతు సంప్రదాయ వృత్తి అయిన పాడి పరిశ్రమలు అభివృద్ధికి తమ కృషిని వినియోగించే అవకాశం ఏర్పడింది. పాల ఉత్పత్తికి అవసరమైన అన్నీ రకాల సౌకర్యాలు (గేదెలు అభివృద్ధి మేత సరఫరా ఋణ సౌకర్యాలు, మార్కెటింగ్ సౌకర్యాలు, సంఘటితం చేశారు. విజయవాడలో పాల శాతాల కేంద్రాలు ఏర్పాటు చేసి సేకరించిన పాలను జంటనగరాలకు రవాణా చేసేవారు. అంతేకాకుండా విశాఖపట్నం, నెల్లూరు, వరంగల్ పట్టణాలకు పాల సప్లయి చేయడానికి పాలకేంద్రాలు ప్రారంభించారు. గుజరాత్ లోని ఆనంద్ పాడి పరిశ్రామికాభివృద్ధి ప్రాజెక్టులాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ఈ పథకాన్ని 3 స్థాయిల్లో అమలు చేశారు. గ్రామ స్థాయిలో పాల ఉత్పత్తిదారుల సహకార సంస్థలు, జిల్లాస్థాయి పాల ఉత్పత్తి దారులు సహకార సంఘం. రాష్ట్ర స్థాయిలో A.P Dairy Development Cooperature leadaration ద్వారా పనులు నిర్వహిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గణాంకాల ప్రకారం 13 జిల్లాలు) రాష్ట్రంలో పాల ఉత్పత్తి 2013-14 లోని 90.83 లక్షల మిలి. టన్నుల నుంచి 2014-15లో 9 చిడి 6.31% పెరిగింది.

***ప్ర.4. ఆంధ్రప్రదేశ్ లో కోళ్ళ పెంపకం పరిశ్రమ మరియు చేపల పెంపకంల పరిశ్రమలు గురించి వివరింపుము ?***

**కోళ్ళ పెంపకం పరిశ్రమ :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కోళ్ళ పెంపకం పరిశ్రమలను ఆదాయాన్ని సమకూర్చే వృత్తిగా చాలా ఆలస్యంగా గుర్తించారు. 2వ పంచవర్ష ప్రణాళిక కాలంలో కోళ్ళ పెంపకం లాభసాటి ఉప పరిశ్రమగా చేపట్టాలని ప్రయత్నించారు. దేశీయ కోళ్ళు సంవత్సరానికి సగటున ఒక్కొక్కటీ 50 గుడ్లు ఉత్పత్తి చేయగా, విదేశాలలో కోళ్ళు సగటున సం||రానికి ఒక్కొక్కటి 120 గుడ్లును ఇస్తుందని తెలుసుకొని కోళ్ళ పెంపకానికి తగిన ప్రాధాన్యత ఇచ్చారు. అయితే తరచూ కోళ్ళు ప్రాణాంతక వ్యాధులకు గురై పెంపకందార్లుకు చాలా నష్టాన్ని కలిగించేవి. ఈ సమస్య పరిష్కరించడానికి ప్రభుత్వం రోగనిరోధక వ్యాక్సిన్ ప్రయోగశాలను గుంటూరులో నెలకొల్పి,,పరిశోధనలను ప్రోత్సహించారు. కోళ్ళ పరిశ్రమాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కూడా రాష్ట్రాలకు నిధులు కేటాయించేది. గ్రామీణాభివృద్ధి విస్తరణ పథకం కింద కేంద్ర ప్రభుత్వం అనేక రాష్ట్ర ప్రభుత్వ కోళ్ళ పెంపక క్షేత్రాలకు మేలుజాతి కోళ్ళను సరఫరా చేసింది.

కోళ్ళ ద్వారా మిశ్రమ తయారికీ 11 కేంద్రాలను స్థాపించి DPAP నిధులు సమకూర్చారు. ఈ కేంద్రాలు 15 టన్నులు కోళ్ళదాణా మిశ్రమాన్ని తయారుచేయడానికి అవసరమైన యంత్ర పరికరాల వంటి అవస్థాపన సౌకర్యాలు కల్పించారు. గ్రామీణ వాణిజ్య కోళ్ళ పరిశ్రమల కేంద్రలా ద్వారా అమ్మకాలు ఉద్రతం చేశారు. తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలలో 30 పెద్ద పరిమాణం గల ప్రాంతీయ చికిన్, డ్రెస్సింగ్ సెంటరను రూ. 1050 లక్షల వ్యయంతో నెలకొల్పారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో "రూరల్ బ్యాంక్ యార్డు పౌల్ట్రీ డెవలప్మెంట్ ప్రోగ్రాం" పథకం అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం రూ. 35లు లక్షలు కేటాయించింది.

ఈ ప్రాజెక్టు కింద పేదరిక రేఖకు దిగువ ఉన్న కుటుంబాలకు తలసరి రూ.750 ప్రయోజనం కల్పించబడింది. అంతే కాకుండా ప్రతి కోడికి రూ 30% సబ్సిడీ కూడా కల్పించబడింది. 2011 సం|| లో

ఈ పథకం ద్వారా ఒక్కొక్క కోళ్ళ పరిశ్రమ యూనిట్ మొత్తం ఖర్చు రూ. 13,000/- ఇందులో సగం సబ్సిడీ ద్వారా కూడా కల్పించబడుతుంది. 2013-14 సం||లో 1272.36 కోట్లుగా ఉన్న కోడిగుడ్లు ఉత్పత్తి 2014-15 నాటికి 1309.58 కోట్లను చేరింది. అంటే 2.77% పెరుగుదల నమోదు చేసుకుంది.

**చేపల పెంపక పరిశ్రమ :**

వ్యవసాయ కూలీలు, వ్యవసాయేతర పనివారితో పాటు అనేక ఇతర పనివారు కూడా చేపల పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారు. సగటు మానవునికి అవసరమైన మాంసకృత్తులు చేపల నుంచి సులభంగానూ, చౌకగాను లభిస్తాయి. 2వ ప్రపంచ యుద్ధకాలంలో విపరీతమైన ఆహార కొరత ఏర్పడింది. అందువల్ల అన్ని రకాల ఆహార పదార్థాలను ఉపయోగించడానికి ప్రయత్నాలు జరిగాయి. . "అధిక ఆహార ఉత్పత్తి" లక్ష్యంగా మొదటి పంచవర్ష ప్రణాళిక కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపల ఉత్పత్తి పథకాన్ని చేపట్టింది. మొదటి పంచవర్ష ప్రణాళికా కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక చెరువులు, కుంటలు, బావులు కింద దాదాపు 4 లక్షల ఎకరాలలో చేపల పెంపకం జరిగిందని అంచనా వేశారు.

1956-61 మధ్యకాలంలో సముద్రతీర ప్రాంతమైన విశాఖపట్నంలో చేపలు పట్టటానికి మరనౌకలను తయారుచేసి, చేపలను నిల్వ ఉంచడానికి Ice plant ను కూడా స్థాపించారు. చేపల పెంపక ప్రయోజనాలను గురించి ప్రజల్లో ముఖ్యంగా చేపల పట్టేవారికి అవగాహన కల్పించడానికి ప్రచార సాధనాలను ఉపయోగించి ఆసక్తిని పెంచారు. ప్రతి జిల్లాలోను ఒక చేపల పెంపక కేంద్రాన్ని నెలకొల్పారు. లోతు నీటిలో చేపలు పట్టే యూనిట్ ను కూడా ఏర్పాటు చేశారు.

శాస్త్రీయ పద్ధతిలో చేపలను పెంచి అధిక దిగుబడిని పొందటానికి 1961-66 మధ్య కాలంలో అదనంగా ఆంధ్ర ప్రాంతంలో 3, తెలంగాణా ప్రాంతంలో ఒక చేపల పెంపక క్షేత్రాన్ని నెలకొల్పారు. చేప పిల్లల సేకరణ కేంద్రాలను ప్రారంభించి ప్రయివేటు యాజమాన్య చెరువులలో కూడా చేపలను నిల్వ ఉంచి అధిక డిమాండ్ సమయాల్లో సరఫరా చేసే ఏర్పాట్లు చేశారు. మత్స్యశాఖ రాష్ట్రంలో 5 యాంత్రిక చేపల కేంద్రాలను నిర్వహిస్తోంది. రాష్ట్రంలోని రిజర్వాయర్లలో 300 టన్నుల చేపల ఉత్పత్తిని ప్రారంభించారు. 30,00/- లక్షల వ్యయాలతో మత్స్యశాఖ ఈ కార్యక్రమాలను అమలు చేసింది.

Indiramma పథకం ద్వారా 2010-11లో చేపల పెంపకంలో రాష్ట్రం అనేక ప్రత్యేకతలను సంతరించుకుంది. దేశంలోనే ఉప్పునీటి కయ్యప్రింక్ల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రథమ స్థానంలోనూ, మంచినీటి చేపల ఉత్పత్తిలో ద్వితీయ స్థానంలో ఉంది. అంతేకాకుండా మంచినీటి రొయ్యల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంలోనూ, సముద్ర చేపల ఉత్పత్తి 5వ స్థానంలో నిలిచింది. చేపల, రొయ్యల మొత్తం విలువలో ఆంధ్రప్రదేశ్ దేశంలో రెండో స్థానంలో ఉంది.

రాష్ట్రంలో చేపల, రొయ్యల ఉత్పత్తి క్రమంగా పెరుగుదల 2005-06లో 8.14 లక్షల టన్నుల నుంచి 2014-15 నాటికి 19,78 లక్షల టన్నులకు చేరుకుంది. అంటే సగటున సం||రానికి 9.92% వృద్ధి చెందింది. ముఖ్యంగా కోల్‌కత్తా ఈశాన్య రాష్ట్రాల మార్కెట్ చేపలకు అధిక డిమాండ్ కల్పిస్తున్నాయి. దేశంలో మరొక ఎగుమతుల మొత్తం 4.20% ఎగుమతులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచే వస్తున్నాయి. అంటే మన రాష్ట్రం మరొక ఎగుమతుల ద్వారా రూ. 14,000/-; ఆదాయాన్ని సమకూర్చుతుంది.

## SHORT ANSWER QUESTIONS

### ప్ర. 1. వ్యవసాయాభివృద్ధికి, కోళ్ళ పరిశ్రమకు సంబంధాలను వివరింపుము.

***కోళ్ళ పెంపక పరిశ్రమ (Poultry Industry):***

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కోళ్ళ పెంపక పరిశ్రమ ఆదాయాన్ని సమకూర్చే వృత్తిగా చాలా ఆలస్యంగా గుర్తించారు. రెండవ పంచవర్ష ప్రణాళిక కాలంలో కోళ్ళ పెంపకం లాభసాటి ఉప పరిశ్రమగా చేపట్టాలని ప్రయత్నించారు. దేశీయ కోళ్ళ సంవత్సరానికి సగటున ఒక్కొక్కటీ 50 గుడ్లను ఉత్పత్తి చేయగా, విదేశాలలోని కోళ్ళు సగటున సంవత్సరానికి ఒక్కొక్కటి 120 గుడ్లను ఇస్తుందని తెలుసుకొని కోళ్ళ పెంపకానికి తగిన ప్రాధాన్యత ఇచ్చారు. అయితే తరుచూ కోళ్ళు ప్రాణాంతక వ్యాధులకు గురై పెంపకదార్లకు చాలా నష్టాన్ని కలిగించేవి. ఈ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం రోగనిరోధక వ్యాక్సీన్ ప్రయోగశాలను గుంటూరులో నెలకొల్పి, పరిశోధనలను ప్రోత్సహించారు. కోళ్ళ పరిశ్రమాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కూడా రాష్ట్రాలకు నిధులు కేటాయించేది. గ్రామీణాభివృద్ధి విస్తరణ పథకం క్రింద కేంద్ర ప్రభుత్వం అనేక రాష్ట్ర ప్రభుత్వ కోళ్ళ పెంపక క్షేత్రాలకు మేలుజాతి కోళ్ళను సరఫరా చేసింది. .

కోళ్ళ ద్వారా మిశ్రమ తయారీకి 11 కేంద్రాలను స్థాపించి, DPAP నిధులు సమకూర్చారు. ఈ కేంద్రాలు 15 టన్నుల కోళ్ళ దాణా మిశ్రమాన్ని తయారు చేయడానికి అవసరమైన యంత్ర పరికరాల వంటి అవస్థాపన సౌకర్యాలు కల్పించారు. గ్రామీణ వాణిజ్య కోళ్ళ పరిశ్రమ కేంద్రాల ద్వారా అమ్మకాలను ఉధృతం చేశారు. రాష్ట్రంలోని ఆంధ్ర తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలలో మూడు పెద్ద పరిమాణం గల ప్రాంతీయ చికెన్, డ్రస్సింగ్ సెంటర్లను రూ. 1050 లక్షల వ్యయాలతో నెలకొల్పారు.

కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో "రూరల్ బ్యాంక్ యార్డ్ పౌల్ట్రీ డెవలప్మెంట్ ప్రోగ్రాం" పథకం అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం రూ. 355 లక్షలు కేటాయించింది. ఈ ప్రాజెక్టు క్రింద పేదరిక రేఖకు దిగువ ఉన్న కుటుంబాలకు తలసరిగా రూ. 750 ప్రయోజనం కల్పించబడింది. అంతేకాకుండా ప్రతి కోడికి రూ 30/- సబ్సిడీ కూడా కల్పించబడింది. ప్రధాన మంత్రి పథకం క్రింద కోళ్ళ పరిశ్రమ ప్రోగ్రాం ద్వారా రూ. 104 లక్షలు క్షామ పీడిత 16 జిల్లాలలో 2010-11 సంవత్సరానికి కూడా కేటాయించారు. ఈ పథకం ద్వారా ఒక్కొక్క కోళ్ళ పరిశ్రమ యూనిట్ మొత్తం ఖర్చు రూ. 13,000. ఇందులో సగం సబ్సిడీ ద్వారా కూడా కల్పించబడుతోంది. 2013-14 సంవత్సరంలో 1272.36 కోట్లుగా ఉన్న కోడిగుడ్ల ఉత్పత్తి 2014-15 నాటికి 1309.58 కోట్లకు చేరింది. అంటే 2.77 శాతం పెరుగుదల నమోదు చేసుకుంది.

*ప్ర. 2. వ్యవసాయాభివృద్ధికి, చేపల పరిశ్రమకు అంతర్గత సంబంధాలు రాయుము.*

*చేపల పెంపక పరిశ్రమ (Fisheries Industry):*

వ్యవసాయ కూలీలు, వ్యవసాయేతర పనివారితోపాటు అనేక ఇతర పనివారు కూడా చేపల పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారు. సగటు మానవునికి అవసరమైన మాంసకృత్తులు చేపల నుంచి సులభంగాను, చౌకగాను లభిస్తాయి. రెండవ ప్రపంచ యుద్ధకాలంలో విపరీతమైన ఆహార కొరత ఏర్పడింది. అందువల్ల అన్ని రకాల ఆహార పదార్థాలను ఉపయోగించడానికి ప్రయత్నాలు జరిగాయి. "అధిక ఆహార ఉత్పత్తి" (Grow more good) లక్ష్యంగా మొదటి పంచవర్ష ప్రణాళిక కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపల ఉత్పత్తి పథకాన్ని చేపట్టింది. మొదటి పంచవర్ష ప్రణాళిక కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక చెరువులు, కుంటలు, బావుల క్రింద దాదాపు 4 లక్షల ఎకరాలలో చేపల

పెంపకం జరిగేదని అంచనా, అంతేకాకుండా అదనంగా 3.84 లక్షల ఎకరాల నీటి వసతి ప్రాంతాలు కూడా చేపల పెంపకానికి అనుకూలమైనవని అంచనా వేశారు.

1956 - 61 మధ్యకాలంలో సముద్రతీర ప్రాంతమైన విశాఖపట్నంలో చేపలు పట్టడానికి మరనౌకలను (Mechanised fishing boats) తయారుచేసి, చేపలను నిల్వ ఉంచడానికి Ice plantను కూడా స్థాపించారు. చేపల పెంపక ప్రయోజనాలను గురించి ప్రజలో, ముఖ్యంగా చేపలు పట్టేవారికి అవగాహన కల్పించడానికి ప్రచార సాధనాలను ఉపయోగించి ఆసక్తిని పెంచారు. సబ్సిడీ రేట్లకు చేపలు పట్టడానికి ఉపయోగించే మర నౌకలను సరఫరా చేయడంవల్ల చేపల సరఫరాను పెంచారు. కారణాల వల మన రాష్ట్రంలో కాకుండా పొరుగు రాష్ట్రాలలో కూడా చేపల విని డిమాండు పెరిగింది.

రాష్ట్రంలో నిరుపయోగంగా ఉన్న 600 చెరువులను చేపల పెంపకం ఉపయోగించారు. ప్రతి జిల్లాలోను ఒక చేపల పెంపక కేంద్రాన్ని నెలకొల్పారు. లోతు నీటిలో చేపలు పట్టే యూనిట్ (Deepwater fishing unit) ను కూడా చేశారు. చేపలు పట్టేవారి సౌకర్యార్థం చేపల వేట సమాచారాన్ని అందించడం మొదలెం చేపల మేత వాటి పెంపక పద్ధతులపై కూడా ప్రజల్లో అవగాహన కల్పించారు. చేపలు పెంపక పరిశోధన కేంద్రాలను కూడా స్థాపించి, తక్కువ వ్యయంతో చేపల ఉతుని ప్రక్రియలను కనుగొన్నారు. కొన్ని గ్రామాలను చేపలు పట్టే గ్రామాలుగా గుర్తించి వారి పిల్లలకు కూడా అనేక సౌకర్యాలు కల్పించారు.

శాస్త్రీయ పద్ధతులలో చేపలను పెంచి అధిక దిగుబడిని పొందడానికి 1961-66 మధ్యకాలంలో అదనంగా ఆంధ్ర ప్రాంతంలో మూడు, తెలంగాణా ప్రాంతంలో ఒక చేపల పెంపక క్షేత్రాన్ని నెలకొల్పారు. చేప పిల్లల సేకరణ కేంద్రాలను ప్రారంభించి ప్రవేటు యాజమాన్య చెరువులలో కూడా చేపలను నిల్వఉంచి అధిక డిమాండ్ సమయాలో సరఫరా చేసే ఏర్పాట్లు చేశారు. మత్స్యశాఖ రాష్ట్రంలో 5 యాంత్రిక చేపల కేంద్రాలను నిర్వహిస్తోంది. రాష్ట్రంలోని రిజర్వాయర్లలో 300 టన్నుల చేపల ఉత్పత్తిని ప్రారంభించారు. రూ. 30, 00 లక్షల వ్యయంతో మత్స్యశాఖ ఈ కార్యక్రమాలను అమలు చేసింది.

Indiramma పథకం ద్వారా 2010-11లో చేపల పెంపకంలో రాష్ట్రం అనేక ప్రత్యేకతలను సంతరించుకుంది. దేశంలోనే ఉప్పునీటి కయ్యల ప్రింక్స్ (Brakish water shrimp) ఉత్పత్తిలో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రథమ స్థానంలోనూ, మంచినీటి చేపల (Laresh Water Fish) ఉత్పత్తిలో ద్వితీయ స్థానంలో ఉంది. అంతేకాకుండా మంచి నీటి రొయ్యల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంలోనూ, సముద్ర చేపల ఉత్పత్తిలో దిగువ స్థానంలోనూ నిలిచింది. చేపల, రొయ్యల మొత్తం విలువలో ఆంధ్రప్రదేశ్ దేశంలో రెండో స్థానంలో ఉంది. సముద్ర ఉత్పత్తుల ద్వారా రాష్ట్రం రూ. 3000 కోట్ల రూపాయల ఆదాయాన్ని సమకూరుస్తోంది. భారతదేశ సముద్ర ఎగుమతుల విలువ్వ 40 శాతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సమకూరుస్తోంది.

రాష్ట్రంలో చేపల, రొయ్యల ఉత్పత్తి క్రమంగా పెరుగుతూ 2005-6లోని 8.14 లక్షల టన్నుల మంది 2014-15 నాటికి 19.78 లక్షల టన్నులకు చేరుకుంది. అంటే సగటున సంవత్సరానికి 9.92 శాతం వృద్ధి చెందింది. ముఖ్యంగా కోల్కత్తా ఈశాన్య రాష్ట్రాల మార్కెట్లు చేపలకు అధిక డిమాండు కల్పిస్తున్నాయి. దేశంలోని పేరొక ఎగుమతుల మొత్తంలో 42.0 శాతం ఎగుమతులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచే వస్తున్నాయి. అంటే మన రాష్ట్రం పేరొక ఎగుమతుల ద్వారా రూ .14,000 ఆదాయాన్ని సమకూరుస్తోంది.

*ప్ర. 3. వ్యవసాయ వస్తువుల పంపిణీ మార్గాలను ప్రభావితం చేయు కారకాలను వివరింపుము.*

రైతులు ఉత్పత్తి చేసిన వ్యవసాయోత్పత్తులు వివిధ మార్గాల ద్వారా వినియోగదారులకు చేరుతాయి. వ్యవసాయ వస్తువులు ఉత్పత్తిదారులనుండి అంతిమ వినియోగదారుల వరకు చేర్చే వివిధ కార్యకలాపాలను మార్కెటింగ్ లేదా పంపిణీగా చెప్పవచ్చును. వ్యవసాయక వస్తువుల పంపిణీ మార్గమును వివిధ కారకాలు ప్రభావితం చేయును. అవి:

(A) వస్తువు మన్నిక స్వభావం : వ్యవసాయక వస్తువుల మన్నిక స్వభావం అనగా వాటిని నిల్వచేయుటకు వీలుగలదా లేదా అనే అంశంపై పంపిణీ ఆధారపడి ఉండును. పాలు, పండ్లు, కూరగాయలు వంటి కొన్ని వస్తువులు త్వరగా చెడిపోయే స్వభావమును కలిగి ఉండుటవలన వాటి సమీపమార్గాల ద్వారా వినియోగదారులకు చేరే విధంగా పంపిణి చేయవలసి ఉండును. లేకపోయినచో అటువంటి వస్తువులు వినియోగదారులకు చేరేసరికి వాటి నాణ్యత తగ్గిపోయి అవి చెడిపోయే అవకాశం ఉన్నది.

**(B) వ్యవసాయ వస్తువుల బరువు అధికంగా నుండుట:** వ్యవసాయక వస్తువుల బరువు అధికంగా ఉండుటవలన రవాణా వ్యయం పెరిగిపోవును. కావున రవాణా వ్యయం తక్కువగా ఉండే విధంగా పంపిణీ మార్గం ఉండవలయును.

**(C) మధ్యవర్తుల ప్రమేయం:** జాతీయంగా ఉండే ఆర్థిక సంస్థలు మధ్యవర్తుల సహాయం తీసుకొని లాభాలను పొందాలని ప్రయత్నించును. దీని వలన రైతుల నుండి వినియోగదారునకు జరిగే వస్తు పంపిణీ త్వరగా జరుగును. ఎందుకనగా లాభాలు వినియోగదారులకు చేరేటందుకు మధ్యవర్తులు సహకరించరు.

**(D) నిల్వ సౌకర్యాలు / గిడ్డంగి వసతులు:** రైతులు ఉత్పత్తి చేసిన వ్యవసాయక వస్తువులకు నిల్వచేసే సౌకర్యాలు తగినంతగా లేనిచో మధ్యవర్తుల సహాయమును పొందకతప్పదు. మధ్యవర్తులు వ్యవసాయక వస్తువులకు నిల్వ సౌకర్యాలు కల్పించడమేగాకుండా, రైతునుండి వినియోగదారుని వరకు అవసరమయ్యే ఇతర సహాయాలను గూడా సమకూర్చగలిగెదరు.

**ప్ర . 4. ఆర్థికాభివృద్ధిలో పాడి పరిశ్రమ పాత్రను వివరింపుము.**

వ్యవసాయ అనుబంధ పరిశ్రమలలో పాడి పరిశ్రమకు ప్రముఖ స్థానం ఉన్నది. ఇండియా వంటి దేశాల ఆర్థికాభివృద్ధిలో పాడిపరిశ్రమకు కీలకస్థానం ఉన్నది. ప్రపంచ పాల ఉత్పత్తిలో మన దేశం రెండవ స్థానాన్ని ఆక్రమించినది. మొత్తం 58.7 మిలియన్ టన్నుల మేరకు పాల ఉత్పత్తిని మనదేశమే చేయుచున్నది. గ్రామీణ ప్రజలలో అత్యధికులకు ఉద్యోగితను, ఆదాయమును సమకూర్చే ప్రధాన ఆధారంగానున్నది. మనదేశంలో భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఆదాయమును అందించుటలో పాడి పరిశ్రమ ప్రధాన పాత్ర పోషించుచున్నది దైనందిన అవసరాలలో పాల ఉత్పత్తులు ముఖ్యపాత్ర కలిగి ఉన్నవి. ఈ కిం ఆర్థిక వ్యవస్థలో పాడి శ్రమ ప్రాధాన్యతను వివరించబడినది.




పాల ఉత్పత్తిని 1950-51లో 17 మిలియన్ టన్నులు ఉండగా 2008-09 నాటికి 108.5 మిలియన్ టన్నులకు పెరిగినది. సగటు వినియోగం 1968-69 లో 112 గ్రాముల పాలు ప్రతిరోజు అందుబాటులో ఉండగా. అది 2008-09 నాటికి 258 గ్రాములకు పెరిగినది. అయితే ప్రపంచ సగటు వినియోగంతో పోల్చినచో ఇంకా తక్కువగానే ఉన్నది. మనదేశంలో జరిగే పాల ఉత్పత్తిలో 80 శాతం మేరకు అసంఘటితరంగం అందించుచున్నది. మిగిలిన 20 శాతం మేరకు మాత్రం సహకార రంగం, ఇతర ప్రైవేటు పాల ఉత్పత్తిదారులు అందించుచున్నారు.

దేశంలో 265 జిల్లాలలో 1.33 లక్షల పాల ఉత్పత్తిదారులు, సహకార సంఘాలు గ్రామీణ స్థాయిలో పనిచేయుచున్నవి. వీరు రోజుకు దాదాపు 30 లక్షల లీటర్ల పాలను సప్లయి చేయుచున్నారు.

**ప్ర. 5. వ్యవసాయం ఒక వ్యాపారముగా దానికున్న లక్షణాలు వివరింపుము ?**

వ్యవసాయమునకు కొన్ని ప్రత్యేక లక్షణములున్నవి.

**1. ఉత్పత్తిలో ప్రకృతి శక్తుల ప్రభావము:** వ్యవసాయము ప్రధానముగా జీవశాస్త్ర లక్షణము గలది. పర్యావరణములలో కొద్ది మార్పు వచ్చిననూ అనేక ఇబ్బందులకు గురి అవుతుంది.

వ్యవసాయము ఋతు సంబంధమయినది. జీవశాస్త్రములో ముడిపడినది అయినందున వ్యవసాయదారులకు దానిపై నియంత్రణకు అవకాశము లేదు.

**2. ఉత్పత్తి యూనిట్ పరిమాణము తక్కువగా నుండుట:** సాధారణముగా వ్యవసాయములో ఉత్పత్తి యూనిట్ పరిమాణ క్రమ విభజనకు అవకాశము తక్కువ. వ్యవసాయము మౌళికముగా, భారీ ఉత్పత్తి కార్యకలాపములకు అనుకూలముగానుండదు.

**3. ధరల మార్పు ఎక్కువ:** వ్యవసాయ ఉత్పత్తులు, వాటి ధరలు వ్యతిరేఖ మార్గములో మారుతుంటాయి. ఉత్పత్తి పెరిగినపుడు ధర తగ్గుతుంది. ఉత్పత్తి తగిస్తే ధర పెరుగుతుంది. వ్యవసాయదారుడు పుష్కళములో పేదరికము అనుభవిస్తాడు. ధర మార్పులను బట్టి ఉత్పత్తిని మార్చుటకు అతని అవకాశము తక్కువ. పైగా వ్యవసాయ వస్తువులకు డిమాండ్ అవ్యాకోచమయినది. అందుచేత వ్యవసాయరంగంలోని ధరల ఒడిదుడుకులు ఎక్కువ.

**4. శీతోష్ణ పరిస్థితులపై ఎక్కువ ఆధారపడి ఉండడం:** శీతోష్ణ పరిస్థితులు, వర్షపాతము మొదలగు వాటిలో వచ్చు ఆకస్మిక మార్పులు వ్యవసాయములో పెద్ద ఒడిదుడుకులను తెస్తాయి. నష్టభయము అనిశ్చితలు ఎక్కువ. నిర్వహణ విధానములలో చాలా సరళత అవసరమవుతుంది.

**5. మూలధన టర్నోవర్ (Turnover) రేటు వ్యవసాయములో తక్కువ:** వ్యవసాయ క్షేత్రము పై మొత్తము ములధన పెట్టుబడికి వచ్చిన ప్రతిఫలము శాతము ములధన టర్నోవర్ అంటారు.

$$\text{మూలధన టర్నోవర్ రేటు} = \frac{\text{స్థూల ఆదాయము}}{\text{మొతం వ్యవసాయకేత ఆసులు}} \times 100$$

$$\frac{\text{Gross Income}}{\text{Total farm Assets}} \times 100$$

వ్యవసాయ టర్నోవర్ రేటు సాపేక్షముగా తక్కువ. ఎందుచేత అనగా ఉత్పత్తి ప్రక్రియ ఎక్కువ కాల వ్యవధి కల్గి ఉంటుంది. కాబట్టి మూలధన ఉపయోగములో వ్యవసాయరంగ సమస్యల పరిశ్రమలకన్నా భిన్నమగా నుంటాయి. అంతేగాక పరపతి సమస్యలు కూడా భిన్నముగా ఉంటాయి.

6. విత్త వనరులు: వ్యవసాయ ఎక్కువ నష్టభయములకు అనిశ్చితలకు గురి అగుటవలన మరియు మూలధన టర్నోవర్ రేటు తక్కువగా నుండుటవలన వ్యవసాయములో పెట్టుబడులు, పరపతి లభ్యత, ఋణముల వ్యవసాయ పరిస్థితులకు అనుగుణముగా నుండవలే.

7.అవ్యాకోచ డిమాండ్: వ్యవసాయరంగము నుండి ప్రధాన ఉత్పత్తులు ఆహార పదార్థములు, ముడి పదార్థములు వీటికి సాధారణముగా డిమాండ్ అవ్యాకోచమయినది. అందుచేత ఉత్పత్తి పెరుగుదల ధరలను ఎక్కువగా తగ్గిస్తుంది. ఉత్పత్తి పెరుగుదల వలన ఆదాయములు పెరగవోవచ్చు లేదా తగ్గవచ్చు.

8. మారుతున్న ఆర్థిక పరిసరములు - వ్యవసాయము: నిరంతరము మారుచును ఆర్థిక పరిసరములు వ్యవసాయమునకు ఒక ప్రత్యేక లక్షణము. ధరలు, ఉతుతి పద్ధతులు, ప్రభుత్వ విధానములు, మార్కెటు పరిస్థితులు తరచు మారుతుంటాయి. ఈ మార్పుల కనుగుణముగా వ్యవసాయములో సర్దుబాట్లు చేయవలసి ఉంటుంది. వ్యవసాయ వ్యవస్థీకరణ, ఉత్పత్తి నిర్ణయములలో సర్దుబాట్లు తరుచుగా చేయవలసి ఉంటుంది.

9. వ్యవసాయ పరిస్థితుల మార్పులను గురించి సంపూర్ణ పరిజ్ఞానము లేకుండుట (Farmers lack of knowledge): ధరలు, డిమాండ్, పర్యావరణ పరిస్థితులు శీతోష్ణస్థితి, వర్షపాతములో మార్పులు, ప్రభుత్వ విధానములో మార్పులు, సాంకేతిక పరిజ్ఞాన మార్పులు గురించి వ్యవసాయదారునికి స్పష్టమయిన పరిపూర్ణ సమాచారము లభించుట చాలా కష్టము. అందుచేత వ్యవసాయ వ్యాపారము ఎక్కువ నష్టభయము అనిశ్చితలలో నిర్వహించవలసి ఉంటుంది. నిరంతరము ఏర్పాటులో మార్పులు పరిపూర్ణ పరిజ్ఞానము లోపించుట కారణములవలన, వ్యవసాయదారులు తమ అనుభవము ప్రాతిపదికగా సర్దుబాట్లు చేసుకోనవలసి ఉంటుంది.

పై వివరించిన విధముగా, వ్యవసాయ వ్యాపారమునకు కొన్ని ప్రత్యేక లక్షణములున్నవి.

## ప్ర. 6. వ్యవసాయ అనుబంధ వృత్తులు.

వ్యవసాయరంగ దిగుబడులు, రైతుల ఆదాయాలు, ఋతుపవనాలు పరిమాణం, సకాల విస్తరణాంశాలపై ఆధారపడి ఉంటాయి. తగినంతగా నీటిపారుదల సౌకర్యాలు లేని ప్రాంతాలలో వ్యవసాయరంగం వర్షంపై ఆధారపడి ఉన్నాయి. ఈ ప్రాంతాలలో రైతుల ఆదాయాలు స్థిరంగా ఉండక

అనేక హెచ్చుతగ్గులకు లోను అవుతుంది. కాబట్టి రైతులు అదనపు ఆదాయాన్ని మకూర్చుకోవడానికి అనేక రకాల అనుబంధ వృత్తులపై ఆధారపడతారు. ముఖ్యంగా చిన్నకారు, సన్నకారు రైతులు వ్యవసాయ అనుబంధ పశుసంవర్ధక వృత్తులైన పాడి పరిశ్రమ, గొర్రెలు పెంపకం, పట్టుపురుగుల పెంపకంలాంటి వృత్తులను శ్రద్ధ చూపుతారు. నీటిపారుదల సౌకర్యాలున్న ప్రాంతాలలోని రైతులు చేపలు, రొయ్యలు పెంపకం లాంటి వృత్తులను చేపడతారు. కోళ్ళ పెంపకం కూడా ఈ కోవకు చెందినదేమైనా రైతుల కంటే ఇతరులు ఈ వృత్తి పై ఎక్కువగా ఆధారపడి ఉన్నారని చెప్పవచ్చు. అదనపు ఆదాయ సంపాదనకు ఉద్దేశించిన అనుబంధ వృత్తులు కాలక్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అమలు చేస్తున్న అనేక పథకాల ప్రోత్సాహకాలతో వ్యవసాయదారులకే కాకుండా వ్యవసాయేతర పనివాళ్ళకు కూడా జీవనాధార వృత్తులుగా మారాయని చెప్పవచ్చు.

**పశుగణాభివృద్ధి :** పశుసంపద పెంపుదలకు అవసరమైన పశువైద్య సౌకర్యాల కల్పనకు ప్రయత్నాలు ముమ్మరంగా చేపట్టారు. మొదటి పంచవర్ష ప్రణాళిక కాలంలోనే జిల్లా స్థాయిలో పశువైద్యశాలను నెలకొల్పారు. అసలు 1948లోనే అధిక పాల దిగుబడినిచ్చే మేలురకం ఆవులు, పెంపుదలకు విశాఖపట్నంలోని ఒక పశుక్షేత్రాన్ని కూడా ఏర్పాటు చేశారు. దక్షిణ భారతదేశంలోనే మొట్ట మొదటి సారిగా ప్రామాణీకరించిన వెన్న శాతం తగ్గించిన పాలు తయారీ విశాఖపట్నం పశుక్షేత్రంలో మొదలైంది. ఇక్కడ ముర్రాజాతి గేదెల పెంపకాన్ని చేపట్టి పాల కేంద్రాలను ఏర్పాటు చేశారు.

**పాడి పరిశ్రమ :** పాడి పరిశ్రమాభివృద్ధికి రాష్ట్రంలో 82.65 లక్షల వ్యయంతో కొత్తగా 8 పథకాలు అమలు చేశారు. ఈ పథకాలు క్రింద ఆంధ్ర రూ. 57.70 లక్షలు, తెలంగాణాప్రాంతాలు రూ.24.95 లక్షలు వ్యయం చేశారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం కూడా రూ. 17.18 లక్షలు సమకూర్చింది. ఈ పథకాల ద్వారా పట్టణ ప్రాంతాల ప్రజలకు పాల సరఫరా ఎక్కువ చేశారు. పాడి పరిశ్రమల సమాఖ్య సభ్యులు పాడి గేదెలను కొనడానికి ఋణాలు కూడా మంజూరు చేశారు. పాల సరఫరా పథకం క్రింద 5 మునిసిపాలిటీ పట్టణాలలో పాల సరఫరా కేంద్రాలను చాలా జిల్లా కేంద్రాలలో మధ్యరకం పాడి పరిశ్రమ కేంద్రాలను స్థాపించారు. వాటికి అవసరమైన భవనాలు యంత్ర పరికరాలు, శీతలీకరణ పరికరాలు, నిల్వ సౌకర్యాలు, పరిశుభ్రమైన పాల సరఫరా చేయడానికి ఏర్పాట్లు చేశారు.

***